కానిస్టేబుల్ పరీక్షకు ఆర్‌టిసి ప్రత్యేక సర్వీసులు

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ జిల్లాలో జనవరి 22, ఆదివారం జరగనున్న పోలీస్ కానిస్టేబుల్ పరీక్షకు ఏపీఎస్ ఆర్‌టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి (డీపీటీవో) ఎం.శ్రీనివాసరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటలకు కాకినాడ నుంచి సూరంపాలెం, కోరంగి డైట్ కాలేజీ, పెద్దాపురం మహారాణి కళాశాలలతో పాటు దివిలి, చేబ్రోలుకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు వెల్లడించారు. అదే విధంగా తుని, ఏలేశ్వరం నుంచి కూడా ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పర్యవేక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ట్రాక్టర్ ర్యాలీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రైతు సంఘం నాయకులు

26న ట్రాక్టర్ ర్యాలీ

ప్రజాశక్తి - కాకినాడ

సంయుక్త కిసాన్ మోర్చా ఆలిండియా కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం కాకినాడ కచేరి పేటలోని సుందరయ్య భవనంలో కాకినాడ జిల్లా రైతు సంఘాల సమన్వయ సమావేశం తిరుమల శెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురాల అప్పారెడ్డి మాట్లాడుతూ రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని గత రెండు సంవత్సరాలుగా ఢిల్లీ కేంద్రంగా ఉద్యమం జరిగిందని, ప్రధాని నరేంద్ర మోడీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని, రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించే చట్టం ఈ పార్లమెంటు సమావేశాల్లోనే చేయాలన్నారు. ఈ నెల 26న రిపబ్లిక్ డే దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ దగ్గర ట్రాక్టర్లతోనూ, బైకులతోనూ ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. రైతాంగ సమస్యలు పరిష్కరించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని, లఖింపూర్ కేరి జిల్లాలో రైతులపై జరిగిన హత్యాకాండలో దోషులను శిక్షించాలని, రైతు ఉద్యమం సందర్భంగా అమరులైన రైతు కుటుంబాలకు పరిహారం చెల్లించి రైతులపై కేసులు ఎత్తివేయాలని జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందచేస్తామన్నారు. అనంతరం ట్రాక్టర్ ర్యాలీకి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వల్లు రాజబాబు, ఎం.రాజశేఖర్, రైతు కూలీ సంఘం నాయకులు చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలను ఉపసంహరించాలి

- సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - కాకినాడ

2023-24 సంవత్సరానికి సంబంధించి స్మార్ట్, ప్రీపెయిడ్, ట్రూ అప్ చార్జీల పేరుతో విద్యుత్ వినియోదారులపై మోపుతున్న కోట్లాది రూపాయల భారాలను ఉపసంహరించుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం సిపిఎం నాయకులు విద్యుత్ శాఖ కాకినాడ డివిజనల్ ఇంజనీర్‌కి వినతిపత్రం సమర్పించారు. అనంతరం సిపిఎం నాయకులు ఎం.రాజశేఖర్, దువ్వ శేష బాబ్జి తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామన్న హామీని నిలబెట్టుకోక పోగా దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారన్నారు. గత ఏడాది విద్యుత్ చార్జీలు పెంచి రూ.1400 కోట్ల రూపాయల భారం వినియోగదారులపై మోపారన్నారు. 2014 నుండి 2019 వరకు ట్రూ అప్ చార్జీల పేరుతో రూ. 2900 కోట్లు 36 నెలల పాటు వసూలు చేశారన్నారు. 2019 తర్వాత మూడు నెలలకోసారి పెంచే దిశగా ప్రతిపాదనలు పెట్టారన్నారు. పిర్రో ఎల్లాయిస్‌పై రూ.790 కోట్ల భారం వేసామని చెబుతూ మిగిలిన అంశాలను వివరించ లేదన్నారు. 200 యూనిట్లు వినియోగించే వారికి స్మార్ట్ మీటర్లు పెడతామంటున్నారని ఒక్కోమీటర్ కు 13 వేల నుండి 14 వేల వరకు ఖర్చు అవుతుందని అంటే సుమారు రూ.పదివేల కోట్ల భారం ప్రజలపై పడుతుందన్నారు. 1.20 కోట్ల మంది వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు పెట్టడం వల్ల వినియోగదారులకు కానీ డిస్కమ్‌లకు గాని ఉపయోగం లేదన్నారు. ఇవి కాకుండా ట్రూ అఫ్ చార్జీల పేరుతో ఏడాదికి మూడు వేల నుండి 5వేల కోట్ల భారం విధిస్తున్నారన్నారు. 2023-24 సంవత్స రానికి సంబంధించి స్మార్ట్, ప్రీపెయిడ్, ట్రూ అఫ్ చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై మోపుతున్న కోట్లాది రూపాయల భారాలను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. 2023 -24 లోటుగా చూపబడిన రూ.13 వేల కోట్లు ప్రభుత్వమే సబ్సిడీగా ఇవ్వాలన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు పెట్టరాదన్నారు. నివాసాలకు, వ్యాపార సంస్థలకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ట్రూ అఫ్ చార్జీల విధానాన్ని రద్దు చేయాలని, ప్రతి నెల విద్యుత్ చార్జీలను సవరించాలనే కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని, ఇప్పటికే వసూలు చేస్తున్న ట్రూ ఆఫ్ చార్జీలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌సి, ఎస్‌టి ఇస్తున్న విద్యుత్తు రాయితీలను సంపూర్ణంగా కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో కె.సత్తిరాజు, మేడిశెట్టి రమణ, కె.వీరబాబు, మలకా రమణ పాల్గొన్నారు.

రూ. 7,665ల సరుకు జప్తు

ప్రజాశక్తి - కాకినాడ

పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వ, రవాణా, రైస్ మిల్లులు, పెట్రోలు బంకులు తదితరాలు నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి శనివారం నిత్యవసరాల చట్టం-1955, సెక్షన్ 6ఏ కింద ఏడు కేసులను విచారించి, రూ.7,665 విలువైన సరుకును ప్రభుత్వానికి జప్తు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్లు కాకినాడ జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ఓ ప్రకటనలో తెలిపారు. అక్రమ రవాణాకు ఉపయోగించిన వాహన యజమానికి రూ. 2 వేలు జరిమానా విధించినట్లు వెల్లడించారు. అదే విధంగా వంట గ్యాస్ సిలెండర్‌ను వ్యాపార అవసరాలకు వినియోగించిన దుకాణ యజమానికి రూ.6 వేలు జరిమానా విధించినట్లు వెల్లడించారు. ఈ మొత్తం పౌర సరఫరాల ఖాతాకు జమవుతుందన్నారు.

108 ఉద్యోగుల రిలే దీక్షలు

- సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి

- ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్

- కాంట్రాక్టు సంస్థ దిగిరాకపోతే సమ్మె తప్పదని హెచ్చరిక

ప్రజాశక్తి - కాకినాడ

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు అనుబంధ 108 కాంట్రాక్టు ఎంప్లాయిస్ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా శనివారం స్థానిక కలెక్టరేట్ సమీపంలో రిలే నిరాహారదీక్ష చేపట్టారు. యూనియన్ నాయకులు పెంకే రమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జీ మాట్లాడుతూ 108 సేవలకు ప్రపంచ వ్యాప్తంగానే గుర్తింపు ఉందన్నారు. శాశ్వత స్వభావం కలిగిన పనుల్లో కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ నియామకాలు తగవన్నారు. ప్రజల ప్రాణాల రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న 108 ఉద్యోగులకు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సిఐ టియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా 108 సేవలు గురించి గొప్పగా చెప్పుకుంటున్నారని తెలిపారు. అయితే ఆ సేవల్లో కీలక పాత్ర పోషించే ఉద్యోగుల జీవన పరిస్థితులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఉద్యోగులకు 3 రకాలుగా జీతాలు చెల్లించడం తగదని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తోందన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ విషయంలో చెల్లించవలసిన కాంట్రాక్టర్ వాటా, ఉద్యోగుల వాటా రెండూ కలిపి ఉద్యోగుల జీతాల నుండే మినహాయించడం చాలా దారుణమన్నారు. 108 ఉద్యోగులపై వేధింపులు, తొల గింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు. 108 ఉద్యోగుల యూనియన్ చాలా పోరాట చరిత్ర ఉందని, సంబంధిత అధికారులు గుర్తించాలన్నారు. సమ్మె చేయాల్సిన పరిస్థితి వస్తే అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. అంతవరకు రాకుండా 108 ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తోందన్నారు. ఎల్.ఎన్.వి. సత్యనారాయణ, డి.ఎన్.ప్రసాద్, వి.ప్రసాద్ బాబు, ఎస్. స్వాతి, ఎం.సుధారాణి దీక్షలో కూర్చున్నారు. కార్యక్రమంలో 108 ఉద్యోగుల నాయ కులు పెంకే రమణ, వివివి సత్యనారాయణ, ఎస్. నాగేశ్వరరావు, ఎస్.వినోద్ కుమార్, ఎం.సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు. కెఎంసి క్లాప్ డ్రైవర్స్ యూనియన్ కోశాధికారి టి. గంగాధర్ సంఘీభావం తెలిపారు.

దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు నాయకులు దువ్వ శేష బాబ్జి

'సబ్ ప్లాన్' శాశ్వతంగా అమలు చేయాలి

కెవిపియస్, దళిత సంఘాల నాయకులు డిమాండ్

ప్రజాశక్తి - కాకినాడ

ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో అణిచివేతకు గురవుతున్న దళిత, గిరిజనుల ఆర్థిక ప్రగతి కోసం, దళిత వాడల అభివృద్ధి కోసం సుదీర్ఘ పోరాటం ద్వారా సాధిం చిన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం 2013ను శాశ్వతంగా అమలు చేయాలని కెవిపిఎస్, దళిత సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ముద్రించిన 2023 క్యాలెండర్‌ను దళిత సంఘాల, ప్రజా సంఘాల నాయకులు శనివారం సుందరయ్య భవనం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెవిపిస్, దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ తరతరాలుగా అణిచివేతకు, అంటరానితనానికి బలవుతూ, ఆర్థిక హక్కులకు దూరంగా నెట్టివేయబడ్డ దళిత, గిరిజనుల బతుకుల్లో వెలుగులు నింపేందుకై 2006 నుండి 2013 దాకా కేవీపీఎస్, దళిత సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సుదీర్ఘ పోరాటం నిర్వహించి దేశమే మన వైపు తిరిగి చూసేలా ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ చట్టం 2013ను సాధించామన్నారు. పోరాటానికి తలొగ్గి చట్టం చేసిన పాలకులు, చట్టం ప్రకారం బడ్జెట్లో దళిత గిరిజనుల జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించ డంలోనూ, కేటాయించిన నిధులను ఖర్చు చేయడంలోనూ వివక్షే చూపారన్నారు. ఏ ప్రభుత్వాలు మారినా ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ చట్టం తీవ్ర నిర్లక్ష్యానికే గురైందన్నారు. 2019-20 బడ్జెట్లో ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ కు 15000 కోట్లు కేటాయించినా ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వ పథకమైన నవ రత్నాల కోసం రూ.7257.44 కోట్లను, సాధారణ పథకాలకు రూ.2164.56 కోట్లు మొత్తంగా 9422 కోట్లను దారి మళ్లించారన్నారు. మరోవైపు సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఎస్‌సిలకు ప్రత్యేక ప్రయోజనాలు చేకూర్చే 27 పథకాలకు నామ మాత్రపు కేటాయింపులతోనూ, మరి కొన్నింటికి సంపూ ర్ణంగా ఎగనామం పెట్టారన్నారు. దళితుల ప్రత్యక్ష ప్రయోజనాలకు కొద్దో గొప్పో ఉపయోగపడుతూ వస్తున్న ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ చట్టం 2023 జనవరి 23తో ముగుస్తుందని ఈ చట్టాన్ని శాశ్వతంగా పకడ్బందీగా అమలు చేస్తే తప్ప దళితులు ముందడుగు వేయలేరన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా అమలు చేయడం కోసం వెంటనే శాసనసభ సమావేశాన్ని జరిపి ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చి పగడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఎలాంటి త్యాగాలకైనా సిద్ధపడి పోరాటాలు ఉధృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు అయితా బత్తుల రామేశ్వరరావు, గుడాల కష్ణ, బచ్చుల కామేశ్వరరావు, తుమ్మల నూకరాజు, వడ్డి ఏడుకొండలు, కెవిపిఎస్ నాయకులు ఎం.రాజశేఖర్, కే.ఎస్.శ్రీనివాస్, కే.సింహాచలం, జీ. సత్యానందం, బీ.సురేష్, ఎన్.రాజు , ప్రజా సంఘాల నాయకులు టీ.ఈశ్వరరావు, సిహెచ్.అజయ్ కుమార్, కే.వీరబాబు, మోతి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న కవిపిఎస్, దళిత సంఘాల నాయకులు

23న కలెక్టరేట్‌లో స్పందన

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లా వ్యాప్తంగా స్పందన ప్రజా విజ్ఞాపనల స్వీకరణ కార్యక్రమం ఈనెల 23వ తేదీ సోమవారం ఉదయం 9:30 నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం, కాకినాడలో జరుగుతుందని కలెక్టర్ కతికా శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అంశాన్ని అర్జీదారులు, జిల్లా అధికారులు గమనించాలని కలెక్టర్ కోరారు.

సౌకర్యాలతో టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అప్పగించాలి

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని స్థానిక గోర్స గ్రామానికి వెళ్లే దారిలో మోహన్ నగర్‌లోని టిడ్కో గృహ సముదాయాలను సిపిఎం నాయకులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ కుంచె చిన్న మాట్లాడుతూ ప్రభుత్వం అధికారులు స్పందించి వాటర్ ట్యాంక్, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టి లబ్ధిదారులకు ఇళ్ళను తక్షణం అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోనేటి రాజు, జిఎస్ భాస్కర్, ఎం సత్తిబాబు ,సూర్యచక్రం సింహాచలం, బి సూర్యనారాయణ పాల్గొన్నారు.

విదేశీ మారక ద్రవ్యానికి ఆక్వా దోహదం

ప్రజాశక్తి - కాకినాడ

ఆక్వారంగం ద్వారానే అధిక ఆదాయం వస్తుందని కాకినాడ ఎంపీ వంగా గీత అన్నారు. విదేశీ మారక ద్రవ్యంను తీసుకొచ్చే పలు రంగాల్లో ఆక్వా రంగం ఒకటని ఆమె చెప్పారు. శనివారం కాకినాడలోని ఎస్సార్‌ఎంటి ఫంక్షన్ హాల్లో 22వ ఆక్వా టెక్నో 2023వ కార్యక్రమాన్ని ఎంపీ గీత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో గీత మాట్లాడుతూ ఆక్వా రంగంపై సుమారు 16లక్షల మంది మన రాష్ట్రంలో ఆధారపడి జీవిస్తు న్నారని చెప్పారు. ఆక్వా ఎగుమతి ఉభయగోదావరి జిల్లా నుంచే అధికంగా జరగడం గర్వంగా ఉందన్నారు. ఆక్వా రంగానికి అవసరమైన విద్యుత్, మందులు, ఫీడింగ్ వంటివి ఈ ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. చెరువులలో క్రిమి రసాయనిక మందులు వినియో గించకుండా మేలైన చేపలు, రొయ్యలను పెంచి ప్రజల ఆరోగ్యానికి కాపాడాలని కోరారు. రొయ్యలు తినడం అల వాటు చేసుకోవాలని ప్రజలను కోరారు. కార్మికులకు భద్రతకు ఆక్వా రైతులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని గీత సూచించారు. ఎంఎల్‌సి చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ ఆక్వా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వారికి అవసరమైనవి సకాలంలో అందించి ప్రభుత్వం మేలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎల్‌ఎ పెండెం దొరబాబు, కౌడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, నిర్వాహకుడు కే జోసఫ్, బలసాడి రంగారావు వివిధ కంపెనీల యజమానులు, ఆక్వా రంగంలో అధిక దిగుబడి సాధించిన రైతులను సన్మానించారు.

ఆక్వా టెక్నో 2023 ప్రారంభిస్తున్న ఎంపీ గీత, ఎంఎల్‌సి చిక్కాల

న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి హర్షవర్ధన్

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన అవసరమనిపెద్దాపురం మెజిస్ట్రేట్ హర్షవర్ధన్ అన్నారు. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్,సీనియర్ సివిల్ జడ్జ్ వై బెన్నయ్య నాయుడు ఆదేశాల మేరకు శనివారం పెద్దాపురం మండలం కాంట్రకోట గ్రామంలోని నూకాలమ్మ గుడి వద్ద న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పెద్దాపురం మెజిస్ట్రేట్ హర్షవర్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో మెజిస్ట్రేట్ హర్షవర్ధన్ మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల అనర్థాలు, బాల్యవివాహాలు జరిపితే చట్ట పరమైన చర్యలు, బాలలకు సంబంధించిన హక్కులు, బాలలకు వాహనాలు ఇవ్వటం వలన నష్టాలు వివరించారు. గ్రామంలో పెద్దల సమ క్షంలో సమస్యలను పరిష్కారించు కోవడం వల్ల ఉపయోగాలు, త్వరితగతిని కేసులు పరిష్కరించడంలో లోక్ అదాలత్ వల్ల కక్షిదారులకు ఉపయోగాలు వివరించారు. ఉచిత న్యాయ సహాయం, వాటికి అర్హులైన వారి వివరాలు తెలిపారు. సదస్సులో న్యాయవాదులు కందుల వెంకటచలం,మడికి రాంబాబు,ఎస్ విశాలక్ష్మి,రాగం కామేశ్వరరావు, అత్తిలి ప్రభూజి,సుకురు దుర్గారావు, పెద్దాపురం జడ్‌పిటిసి గవరసాన సూరి బాబు, ఎంపీటీసీ జాగు వీరభద్రరావు, సర్పంచ్ మాదిరెడ్డి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ జోకా నానాజీ, పారా లీగల్ వాలంటీర్లు నాని బాబు, నూతలపాటి అప్పల కొండ, బళ్లమూడి సూర్యనారాయణ మూర్తి, కెవివి లక్ష్మి, మండవిల్లి భాస్కరరావు, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

కేంద్ర గ్రంథాలయ డిజిటలైజేషన్‌కు ప్రణాళిక

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని డిజిటలైజేషన్ చేయడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. కాకినాడ మెయిన్ రోడ్డుని జిల్లా గ్రంథాలయాన్ని కలెక్టర్ కృతికా శుక్లా శనివారం పరిశీలించారు. గ్రంథాలయానికి నిత్యం వచ్చే పాఠకులకు, వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు కల్పిస్తున్న సదుపాయాలు, దినపత్రికలు, పుస్తకాల వివరాలు, పుస్తకాల కొనుగోలు ప్రక్రియ విధి విధానాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. దినపత్రికలు, పుస్తకం విభాగం, పోటీ పరీక్షలు తదితర విభాగాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోటీ పరీక్షల విభాగంలో పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులతో కలెక్టరు మాట్లాడి పోటీ పరీక్షల వివరాలు, గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పోటీ పరీక్షల పుస్తకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కతికా శుక్లా మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి కషి చేస్తామన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని డిజిటలైజేషన్ చేయడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని సిబ్బందిని కలెక్టరు ఆదేశించారు. గ్రంథాలయ భవనం పైఅంతస్తుపై అదనపు నిర్మాణాలకు అంచనాలు సిద్ధం చేయడంతో పాటు మరమ్మతు పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టరు కృతికా ఆదేశించారు. ఈ సందర్భంగాగ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.ఎల్.ఎన్.ఎస్.వి.ప్రసాద్, ఉప గ్రంథాలయాధికారి ఆర్.వి.రాము, దూలం వెంకన్నబాబు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ అతిథిగృహం ఆధునికీకరణ పనులు చేపట్టాలి

కాకినాడ నాగమల్లితోట ఆర్డీవో కార్యాలయం దగ్గరలో ఉన్న రెవెన్యూ అతిథి గహం ఆధునికీకరణ పనులకు అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ రహదారులు, భవనాల శాఖ ఇంజనీర్లతో కలిసి రెవెన్యూ అతిథి గృహాన్ని తనిఖీ చేశారు. రెవెన్యూ భవనంలోని సదుపాయాలను పరిశీలించి, మార్పులపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఆధునికీకరణ పనులకు సంబంధించి ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

గ్రంథాలయంలో పుస్తకాలను పరిశీలిస్తున్న కలెక్టర్ కృతిక

ప్రమాదం జరిగినపుడు ప్రథమ చికిత్సపై విద్యార్థులకు వివరిస్తున్న డాక్టర్

'ఆదిత్య'లో రోడ్డు భద్రతా వారోత్సవాలు

ప్రజాశక్తి -గండేపల్లి

34వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు పురస్కరించుకుని సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో విద్యా సంస్థల డ్రైవర్లకు, విద్యార్థులకు జిల్లా ట్రాన్స్ పోర్ట్ విభాగం ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎ.మోహన్, కాకినాడ ట్రాఫిక్ డి.ఎస్.పి, పెద్దాపురం ఇన్‌ఛార్జి డి.ఎస్.పి. మొగిలి వెంకటేశ్వరరావు, విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్ సతీష్ రెడ్డి, ఇన్‌ఛార్జ్ ఆర్.టి.ఓ. సురేష్ కాకినాడ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బి.వి.మురళి కృష్ణ, ముఖ్య అతిథులుగా ట్రాఫిక్ నిబంధనలపై సూచనలు సలహాలు అందించారు. రోడ్డు భద్రతపై ఇప్పటికే ఉన్న కెమెరాలకు అదనంగా 2300 కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్సలపై అపోలో డాక్టర్ ఎం.వి.కిరణ్ కుమార్, మెడికవర్ డాక్టర నవీన్‌లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో వివరించారు. డ్రైవర్ తమ విధినిర్వహణలో విలువైన విద్యార్థుల ప్రాణాలు మీ చేతిలో ఉన్నాయని గుర్తెరిగి జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని కోరారు. అనంతరం ఆదిత్య యాజ మాన్యం తరపున ట్రాన్స్‌పోర్టు అధికారులను, డాక్టర్లను సత్కరించారు. కార్యక్రమంలో ఆదిత్య సిబ్బంది సి. హెచ్. వెంకటరెడ్డి, సి.ఎ.ఓ.పి.కష్ణ మూర్తి, ఏ.ఓ.ఎం.సూర్యనారాయణ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

దేవస్థాన కళాశాల స్థలం ఆక్రమణకు యత్నం

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం దేవస్థానం సంబంధించిన సత్యదేవ జూనియర్ కళాశాల స్థలాన్ని కొంతమంది దురాక్రవణ చేసి తమ ఇంటికి రహదారి నిర్మాణం చేపట్టేందుకు యత్నించిన వైనం వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి కొండ దిగు వున్న మెయిన్ రోడ్డు ఆనుకుని సర్వేనెంబర్ 27లో 2.34 ఎకరాల స్థలం ఉంది. అందులో సత్య దేవా జూనియర్ కళాశాల, క్రీడా స్థలం ఉంది ఈ కళాశాల కాంపౌండ్ గోడ వెనుకనే అనుకుని కొంత మంది ఉద్యోగులు ఇల్లు కట్టుకుని ఉంటు న్నారు. అయితే కళాశాలకు గోడకు మధ్యలో ఉన్న ఖాళీ స్థలాన్ని ఆక్రమించి రహదారిని వేసుకునేందుకు ఇద్దరు దేవస్థానం మాజీ ద్యోగులు సహకారం ఉందన్న ఆరోపణలు విని పిస్తున్నాయి. తమ ఇళ్లకు దగ్గరగా వెళ్లేందుకు, శుక్రవారం కూలీలను ఏర్పాటు చేసి కళాశాల గోడ మధ్యలో ఉన్న చెట్లను నరికి వేసి కొంత గోడను కూడా పగుల కొట్టారు. ఈ విషయం బయట పొక్కింది. విషయం తెలుసుకున్న మీడియా ప్రతినిధులు కొంతమంది క్షేత్ర స్థాయిలో పరిశీలించదానికి వెళ్లగా అక్కడ గోడను పగలగొట్టి చెట్లను నరికి నట్లు ఆనవాళ్లు కనబడ్డాయి. మరొక విషయం ఏమి టంటే దురాక్రమణకు యత్నించిన కూతవేటు సమీపంలోనే దేవ స్థానం ఇఒ క్వార్టర్ ఉంది. అయినా ఆక్రమణ దారులు దురాక్రమణకు పూనుకున్నారంటే పలు అనుమా నాలు వ్యక్తమవు తున్నయని సోషల్ వర్కర్ బొబ్బ రాడ ప్రసాద్ ఆరోపించారు. కోట్ల విలువ చేసే కళాశాల స్థలాన్ని అక్రమిస్తున్నారంటే దేవస్థానం అధికారులు అలసత్వం కనబడు తుందన్నారు. ఇప్పటికైనా ఆక్రమణ దారులను గుర్తించి ఆక్రమణలు తొలగించి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయమై కళాశాల ప్రిన్సిపల్ వెంకట్‌ను వివరణ కోరగా కళాశాల ముగించిన తర్వాత సాయంత్రం కొంత మంది కూలీలు వచ్చి చెట్లను నరకారని కొంతమేర కళాశాల గోడను పగుల గొట్టడం తెలిసి తాను అక్కడ వెళ్ళగా కూలీలు ఉండడం చూసి తాను మందలించడంతో కూలీలు వెళ్లిపోయారని చెప్పారు. అయితే కళాశాల క్లాసులు జరుగుతుండగనే కూలీలు వచ్చి చెట్లను నరికి ఉంటారని వినికిడి. అయితే దీనిపై పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు చేయక పోవడంతో పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

సత్యదేవ కళాశాల గోడ వద్ద ఆక్రమణ దారులు నరికిన చెట్లు

ప్రతిభను కనబరిచిన విద్యార్థులతో శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు

'శ్రీచైతన్య' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -జగ్గంపేట

జాతీయస్థాయిలో జరిగిన టాలెంట్ టెస్టో జగ్గంపేట శ్రీ చైతన్య విద్యార్థులు విజయం సాధించారని స్థానిక ప్రిన్సిపల్ జి శ్రీనివాసరావు శనివారం ఆయన విలేకరులకు తెలిపారు. జాతీయస్థాయి టాలెంట్ టెస్టులో జగ్గంపేట శ్రీ చైతన్యకు చెందిన విద్యార్థి విద్యార్థులు 55 మంది ప్రతిభను కనబర్చి జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ ఇన్చార్జ్ నాగేంద్రబాబు, అధ్యాపకులుపాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్

ప్రజాశక్తి-అమలాపురం

అంతర్ జిల్లా దొంగల ముఠాను అమలాపురం పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డిఎస్‌పి వై.మాధవరెడ్డి ఈ వివరాలు వెల్లడించారు. రాజమహేంద్రవరానికి చెందిన ఒక మైనర్‌తో సహ నలుగురు సభ్యులున్న ముఠాను అరెస్ట్ చేశామని తెలిపారు. నిందితుల నుంచి రూ.7,74,500 విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇందులో 56 గ్రాముల బంగారు ఆభరణాలు, మూడు కేజీల వెండి వస్తువులు, రెండు బైకులు, రూ.20 వేల నగదు ఉందన్నారు. కేసు ఛేదించిన అమలాపురం పట్టణ సిఐ సిహెచ్.కొండలరావు, అమలాపురం సిసిఎస్ సిఐ గోవిందరాజులు, ఎస్ఐ బి.ప్రభాకరరావు పోలీసు సిబ్బందిని ఎస్‌పి సుధీర్‌కుమార్ రెడ్డి, డిఎస్‌పి మాధవరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

ట్రాన్స్ జెండర్ బలవన్మరణం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

ప్రేమించిన వ్యక్తి మరో వ్యక్తితో చనువుగా ఉంటున్నాడన్న కారణంతో స్థానిక సింహాచలం నగర్‌కు చెందిన ట్రాన్స్ జెండర్ ఆత్మహత్యకు పాల్పడింది. త్రీటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు సింహాచలం నగర్‌లో నివాసముంటున్న ట్రాన్స్ జెండర్ మోర్ల ప్రణీత(29) అదే ప్రాంతానికి చెందిన పట్లా శ్రీను కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఐతే పట్లా శ్రీను మరో ట్రాన్స్ జెండర్‌తో చనువుగా ఉంటున్నాడని తెలిసి ప్రణీత ఫోన్లో నిలదీసింది. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మనస్తాపం చెందిన ప్రణీత ఈ నెల 19న పురుగుమందు తాగింది. చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శనివారం మృతి చెందింది.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం గ్రామానికి చెందిన బసవ రాజు సుబ్రహ్మణ్యం(38) తన గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. గమనించిన అతని తల్లి పోలీసులకు సమాచారం ఇచ్చింది. ఆత్మహత్యకు కారణాలు తెలియ రాలేదు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గోపాలపురం

మనస్తాపంతో విషం తాగి ఆత్మహత్యకు పాల్పడిన యర్రవరానికి చెందిన వీరవెంకట్రావు(32) శనివారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు యర్రవరం గ్రామానికి చెందిన వీరవెంకట్రావు మద్యానికి బానిసయ్యాడు. దీంతో అతని భార్య పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. మనస్తాపానికి గురైన వెంకట్రావు ఈనెల 20న విషం తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు రాజమహేంద్రవరం ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపారు.

బైక్ దొంగల ముఠా అరెస్ట్

ప్రజాశక్తి - కాకినాడ క్రైం

కాకినాడ జిల్లాలో వివిధ చోట్ల మోటార్ బైక్ దొంగతనాలు పాల్పడుతున్న ఒక ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి రూ.16 లక్షల విలువైన 40 బైకులను స్వాధీనం చేసుకున్నారు. కాకినాడ ఎస్‌పి ఎంజరవీంద్రనాథ్‌బాబు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు.కాకినాడ క్రైం డిఎస్‌పి రాంబాబు బృందం ఈ నెల 20న ఆరుగురిని అరెస్ట్ చేసిందన్నారు. చెడు అలవాట్లకు బానిసై, సులభంగా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో ఏడాది నుంచి వీరు బైకులను దొంగిలిస్తున్నారన్నారు. ఆరుగురిలో ఒక నిందితుడు కరప మండలం నడకుదురుకు చెందిన పట్టా హరీష్ 2017 నుంచి బైక్ చోరీలకు పాల్పడుతున్నాడన్నారు. కొన్నిసార్లు జైలుకు కూడా వెళ్లాడని తెలిపారు. రామచంద్రపురానికి చెందిన షాజహాన్‌కు అరెస్ట్ చేసి రూ.50 వేల విలువచేసే 10 సైకిళ్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.

ఎంఎల్‌ఎ రాజా, చందనలను సత్కరిస్తున్న తాడాల, విష్ణు తదితరులు

వైసిపి జెఎస్‌సి కడియం ఇన్‌ఛార్జిగా తాడాల

ప్రజాశక్తి - కడియం

వైసిపి జెఎస్‌సి కడియం మండలం ఇన్‌ఛార్జిగా తాడాల చక్రవర్తి నియమితులయ్యారు. రాష్ట్ర జెఎస్‌సి కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, హోం మంత్రి తానేటి వనిత, వైసిపి జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా, ఎంపీలు పిల్లి సుభాష్ చంద్రబోస్, మార్గాని భరత్, అనపర్తి, గోపాలపురం, నిడదవోలు ఎంఎల్‌ఎలు, వైసిపి రాజమహేంద్రవరం రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వరరావు తదితరులు రాజమహేంద్రవరం ఆర్ అండ్ బి అతిథిగృహంలో జరిగిన జిల్లా స్థాయి పార్టీ సమావేశంలో తాడాల పేరును ప్రకటించారు. గత ఎన్నికల్లో కడియం మండలం బూత్ కన్వీనర్‌గా కొనసాగిన తాడాలను ప్రస్తుతం ఎన్నికల కమిటీలో మండల ఇన్‌ఛార్జిగా నియమించారు. గృహ సారథులను సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. అలానే రూరల్ మండల జెఎస్‌సిగా కొంతమూరుకు చెందిన తాతికొండ విష్ణు అర్జున్ వార్డుల అధ్యక్షులుగా రాజమౌళి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ రాజా, కో-ఆర్డినేటర్ చందనలను చక్రవర్తి, విష్ణు సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. జెఎస్‌సి చైర్మన్ ప్రతాప రెడ్డి సత్కరించి పూల మొక్కను అందించారు.

సంకల్పం ఉంటే ఛాంపియన్ కావొచ్చు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ఎవరైనా రంగంలో ఛాంపియన్ కావాలని గట్టిగా సంకల్పిస్తే వారు ఛాంపియన్లుగా నిలుస్తారని ఆసియా ఖండం స్ట్రాంగ్ మెన్ వరల్డ్ గిన్నిస్ రికార్డు పొందిన మనోజ్‌కుమార్ చోప్రా పిలుపునిచ్చారు. మాధవపట్నం మార్గదర్శి హైస్కూల్ ప్రత్యేక ప్రిన్సిపల్ సర్వ మంజుల, డైరెక్టర్ వల్లూరి నోవహాను ఆధ్వర్యంలో ప్రత్యేక మోటివేషన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆసియా ఖండం నుంచే బలవంతుడైన వ్యక్తిగా గిన్నిస్ రికార్డు కెక్కిన మనోజ్‌కుమార్ చోప్రా తన బలంతో సాధించిన పలు ప్రదర్శనలు ఇచ్చారు. 1,000 పేజీల గల పుస్తకాల బండిలను సగానికి చించివేసి, వంట గదిలో ఉపయోగించే నాన్ స్టిక్ పాన్‌ను దోశ మాదిరిగా చేతులతో మడత పెట్టి, సాఫ్ట్ బాల్ క్రీడకు ఉపయోగించే బ్యాట్‌ను అమాంతంగా రెండు ముక్కలుగా విరిచి, బీరు బోటిళ్లను అరచేతితో ముతిక్కిపై కొట్టడం వంటి అద్భుతాల్ని ప్రయోగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు 55 దేశాలలో ప్రదర్శనలు ఇచ్చానన్నారు. విద్యార్థులు ఇలాంటి విన్యాసాలను ఇంటి వద్ద ప్రయత్నించరాదన్నారు. అనుభవజ్ఞులైన కోచ్ సమక్షంలోనే వీటిని ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిషప్ రిచర్డ్ ఫెన్నర్, రెవరెండ్ క్రిష్టాఫర్, బిషప్ సిఫిసిస్ తదితరులు పాల్గొన్నారు. మనోజ్ కుమార్ చోప్రాను పాఠశాల డైరెక్టర్ వల్లూరి నోవహా, ప్రిన్సిపల్ సర్వమంజుల ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ దేవా మినిస్ట్రీస్ డైరెక్టర్ రెవరెండ్ డాక్టర్ కటకం రాజేష్‌బాబు, జగ్గంపేటకు చెందిన రెవరెండ్ జాన్ డానియేల్, పాఠశాల ఆధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

అట్టపెట్టెను అవలీలగా వంచేస్తున్న మనోజ్‌కుమార్‌చోప్రా

ఊపందుకుంటున్న ఉద్యమాలు

గోదారి గలగలలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రజా వ్యతిరేక విధానాలపై జిల్లాలో ఉద్యమాలు ఒక్కొక్కటిగా ఊపందుకుంటున్నాయి. రాష్ట్రంలో జరిగిన కార్మిక, కర్షక, అభ్యుదయ ప్రజా ఉద్యమాల్లో జిల్లాకు ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడ జరిగిన ఉద్యమాలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైనవి కోకొల్లలు. అదే ఒరవడిని కొనసాగించేందుకు ప్రజాస్వామ్య వాదులు, ప్రగతిశీల శక్తులు సన్నద్ధమవుతున్నారు. ఎపి పేపర్ మిల్లు యాజమాన్యం పరంపర-2 పేరుతో అక్రమాలకు తెరలేపిన విషయం విదితమే. కన్వేక్షగా కార్మికులకు రావల్సిన అగ్రిమెంట్, ఇతర హక్కులను సైతం అమలు చేయకపోవటంతో మిల్లులోని 8 కార్మిక సంఘాలు ఏకతాటిపైకి వచ్చి సమరశంఖం పూరించాయి. ఈ ఆందోళనలకు అధికార పార్టీతో పాటు, ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు సైతం పాల్గొని మద్దతు ప్రకటించారు. ఒకవైపు అధికార యంత్రాంగం యాజమాన్యంతో చర్చలు జరుపుతున్నప్పటికీ యాజమాన్యం మరింత దూకుడుగా వ్యవహరిస్తుండటే విమర్శలు వినిస్తున్నాయి. కొత్త అభ్యర్థులకు ఆఫర్ లెటర్లు జారీ చేయటమే దీనికి కారణం. అక్రమాలు జరిగాయంటూ ఆందోళనలు జరుగుతున్నప్పటికీ పేపరు మిల్లు యాజమాన్యం మొండిగా వ్యవహరించడం వెనుక ఎవరున్నారనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. జిల్లా వ్యాప్తంగా ఇది చర్చనీయాంశమవుతోంది.

ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ కోసం...

వామపక్ష పార్టీలు, దళిత సంఘాలు ఏకతాటిపైకి వచ్చి పోరాటి సాధించుకున్న ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ కొనసాగింపుకు జిల్లా వ్యాప్త ఉద్యమానికి రంగం సిద్ధమవుతోంది. కెవిపిఎస్ ఆధ్వర్యంలో 2013లో జిల్లాలో విశాల పోరాటం జరిగిన విషయం విదితమే. సబ్‌ప్లాన్ గడువు ముగుస్తున్న నేపథ్యంలో మరో సారి ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేయటంతో పాటు, ప్రత్యక్ష ఆందోళనలు జరుగుతున్నాయి. ఇదే విధంగా దళిత సంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశాలు, చర్చలు జరుగుతున్నాయి. ఈ సమావేశాల్లో జిల్లాలోని దళిత, అభ్యుదయ, ప్రజాస్వామ్య వాదులతో పాటు వామపక్ష పార్టీలు, ప్రజా, కార్మిక సంఘాల ప్రతినిధులు భాగస్వాములవుతున్నారు. గడచిన పదేళ్లలో ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులు చేసిన దుర్వినియోగంపైనా చర్చ నడుస్తోంది. దుర్వినియోగమైన నిధులు సాధించుకోవటంతో పాటు సబ్‌ప్లాన్ కొనసాగింపే లక్ష్యమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నెల 23తో గడువు ముగియటంతో ప్రభుత్వ వైఖరి తేల్చిచాల్సి ఉంది. దళితులు, గిరిజనుల ఆకాంక్షలకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లయితే రాబోయే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పలువురు దళిత, గిరిజన సంఘాల నాయకులు, ప్రజాస్వామ్య వాదులు హెచ్చరిస్తున్నారు.

హెచ్చరికలు పటాపంచలు

జూదాలు, కోడిపందేలను నిర్వహించరాదని, నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు చేసిన హెచ్చరికలు పటాపంచలయ్యాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కోడి పందేలు ఎప్పటిలాగే విస్తృతంగా జరిగాయి. ఈ కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులే ప్రారంభించడం పలు విమర్శలకు దారి తీసింది. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గిన పోలీసులు ఎప్పటిలాగే ప్రేక్షకపాత్ర పోషించారు. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.300 కోట్ల వరకూ చేతులు మారాయి. అయితే గతంతో పోల్చితే కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో కొంత మేర పందేలు తగ్గాయి. కాకినాడ జిల్లాలో మాత్రం యథావిధిగా కొనసాగాయి.

వైసిపి హయాంలో సామాన్యుల బతుకు దుర్భరం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్, కాకినాడ, కరప

వైసిపి పాలనలో సామాన్యుల బతుకు దుర్భరంగా మారిందని పెద్దాపురం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చిన రాజప్ప అన్నారు. శనివారం సామర్లకోట మండలం చంద్రంపాలెంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలంటే చంద్రబాబును సిఎంను చేయాలన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇవి పోవాలంటే టిడిపిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.రామారావు, ఎ.శ్రీహరిరావు, బి.అమ్మతారామయ్య, బాబ్జి తదితరులు పాల్గొన్నారు. కాకినాడలోని 44, 46వ డివిజన్లలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు పాల్గొన్నారు. వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తెలుపుతూ స్థానిక ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు డివిజన్లో నెలకొన్న పలు సమస్యలను కొండబాబుకు తెలిపారు. కొండబాబు మాట్లాడుతూ వైసిపి హయాంలో అన్ని ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జె-ట్యాక్సులు చెల్లించలేక వ్యాపార సంస్థలు రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వీరు, పి.రాజు, సిహెచ్.రవి, జి.విన్ను, కె.అప్పారావు, టి.వెంకటలక్ష్మి, జె.జ్యోతి తదితరులు పాల్గొన్నారు. కరప మండలం పాతర్లగడ్డలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి బుంగా సింహాద్రి, మాజీ ఎంపిపి జి.శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

సామర్లకోట రూరల్ చంద్రంపాలెంలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ చినరాజప్ప

ఘనంగా చొల్లంగి తీర్థం

ప్రజాశక్తి - తాళ్లరేవు, కరప

తాళ్లరేవు, కరప మండలాల్లో జరిగిన చొల్లంగి తీర్థానికి యాత్రికులు పోటెత్తారు. తాళ్లరేవు మండలం చొల్లంగిలో మేళతాళాలతో అమ్మన్న ఎద్దుల ఊరేగింపు జరిగింది. మహిళలు గరగలను ఎత్తుకుని సంగమేశ్వరుని దర్శనానికి తరలి వెళ్లారు. చొల్లంగి ఆంజనేయస్వామి ఆలయంలో ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కరప మండలం ఉప్పలంక మొండి చొల్లంగి రేవు వద్ద, చొల్లంగి అమావాస్య తీర్థానికి యాత్రికులు పోటెత్తారు. ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట జడ్‌పిటిసి సభ్యులు యాళ్ల సుబ్బారావు, ఎంపిపి పెంకె శ్రీలక్ష్మి, నాయకులు సత్తిబాబు ఉన్నారు. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పి.బాబూరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. సర్పంచ్ బొమ్మిడి నమోమి ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు చేశారు.

చొల్లంగిలో యాత్రికుల కోలాహలం

కానిస్టేబుల్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ జిల్లాలో ఆదివారం జరగనున్న కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎస్‌పి ఎం.రవీంద్రనాథ్‌బాబు తెలిపారు. శనివారం జెఎన్‌టియుకె అలూమిని ఆడిటోరియంలో పోలీసు అధికారులకు, సిబ్బందితో ఈ మేరకు సమావేశాన్ని నిర్వహించారు. ఎస్‌పి మాట్లాడుతూ అభ్యర్థులు ఉదయం 9గంటల్లోగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. 10 గంటల తరువాత ఒక్క నిముషం ఆలస్యమైనా లోనికి అనుమతించబోమన్నారు. మధ్యాహ్నం 1గంట తరువాతే అభ్యర్థులను పరీక్ష కేంద్రం నుంచి బయటకు అనుమతిస్తామన్నారు. అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురాకూడదన్నారు. హాల్ టికెట్‌తో పాటు ఒక ఒరిజినల్ ఫొటో గుర్తింపు కార్డు, పెన్సిల్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ను మాత్రమే తీసుకురావాలన్నారు. అభ్యర్థులు అవకతవకలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. జిల్లాలో ఉన్న అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాలకు దగ్గరలో గల జిరాక్స్ షాపులు, ఇంట రైట్ సెంటర్లను మూసివేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్‌పి పి.శ్రీనివాస్, డిఎస్‌పి పి.మురళీకృష్ణారెడ్డి, ఎస్‌బి డిఎస్‌పి ఎం.అంబికా ప్రసాద్, క్రైం డిఎస్‌పి ఎస్.రాంబాబు, ఎఆర్ డిఎస్‌పి వెంకట అప్పారావు, సర్పవరం ఎస్ఐ ఎ.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పెద్దాపురం అలాగే మున్సిపల్ సెంటర్లోని అంబేద్కర్ భవనంలో పరీక్షల నిర్వహణకు సంబంధించి పోలీసులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎస్‌పి మాట్లాడారు. పెద్దాపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఈ పరీక్షలకు సంబంధించి 4 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. సూరంపాలెం ఆదిత్య, ప్రగతి కళాశాలలు, పెద్దాపురంలోని మహారాణి కళాశాల, దివిలి కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలల్లో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అడిషనల్ ఎస్‌పి సత్యనారాయణ, డిఎస్‌పి మొగిలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హాజరైన సిబ్బంది(ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న ఎస్‌పి రవీంద్రనాథ్‌బాబు

సమస్యల పరిష్కారం కోసమే గడపగడపకూ...

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రజా సమస్యల పరిష్కారానికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ తెలిపారు. ఉప్పంగలలో 2వ రోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ముమ్మిడివరం ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ శనివారం నిర్వహించారు. ఎంపిపి రాయుడు సునీత, స్థానిక సర్పంచ్ శాఖ శంకరుడు, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. గ్రామంలో మంచినీటి సమస్య తీర్చేందుకు రూ. 29 లక్షల ఒఎన్‌జిసి సిఎస్ఆర్ నిధులతో 40 వేల లీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఆయన వెంట లచ్చిపాలెం సొసైటీ చైర్మన్ దవులూరి శ్రీరామచంద్రమూర్తి, వైస్ ఎంపిపి దూళిపూడి నాగేంద్రప్రసాద్, కె.నాగరాజు, ఇంజరం సర్పంచ్ ఎం.శివరామప్రసాద్, పి. రత్నకుమారి, ఎస్.దాను, కె.వెంకట్, కె.మాతర్రాజు, డి.జగదీశ్వరరావు, డి.వరద వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కరపత్రాలను అందిస్తున్న ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్‌కుమార్

ఎపిఎన్‌జిఒను విమర్శిస్తే సహించబోము

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

దక్షిణ ఎల్ల చరిత్ర గల ఎపిఎన్‌జిఒ సంఘాన్ని విమర్శిస్తే సహించేది లేదని సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు గుద్దాటి రామ్మోహన్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం కాకినాడలోని ఎపి ఎన్‌జిఒ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎన్‌జిఒ నాయకులు మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలపై పోరాడటం స్వార్థ ప్రయోజనాల కోసం మిగిలిన సంఘాలను విమర్శించడం సరికాదని కెఆర్ సూర్య నారాయణకు సూచించారు. ఉద్యోగుల డిమాండ్ల సాధనకు, సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేసే ఎపిఎన్‌జిఒను విమర్శిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో పి.కృష్ణ, వృద్ధ మీనాక్షి, ఎం.వెంకటేశ్వరరావు, ఎస్.చంద్రరావు, కెవిఎస్.ప్రసాద్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని వడ్లమూరు జడ్‌పి హైస్కూల్లో 2వ విడత నాడు-నేడు నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు బంటే వీరరామారావు శనివారం పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఈ పనులు పూర్తి కావడం వల్ల విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రసాదరావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ మురళి పాల్గొన్నారు.

సారా కాస్తే కఠిన చర్యలు

గండేపల్లి : సారా తయారీ చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఇబి అడిషనల్ ఎస్‌పి పి. సోమశేఖర్ హెచ్చరించారు. శనివారం రంగంపేట ఎస్ఐ టి.రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన దాడుల్లో అడిషనల్ ఎస్‌పి పిట్ట సోమశేఖర్, సీఐ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 40మంది సిబ్బందితో ఈ దాడులు నిర్వహించేందుకు చర్యలు చేపట్టమన్నారు

ఇళ్ల నిర్మాణాల వేగవంతానికి చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఇళ్ల నిర్మాణం వేగవంతానికి కాంట్రాక్టర్లు, అధికారులు సమన్వయంతో పని చేయాలని అదనపు కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం నగరపాలక సంస్థ, గృహ నిర్మాణశాఖ, మెప్మా సిబ్బంది, కాంట్రాక్టర్లతో సమీక్షించారు. కొమరగిరి లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు ప్రోత్సాహం ఇచ్చే అవకాశాలతో పాటు, లేఅవుట్లలో సకల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఇళ్ల నిర్మాణాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మరింత వేగవంతమయ్యేలా ఆయా శాఖలు కాంట్రాక్టర్లకు తోడ్పాటును అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. లబ్ధిదారుల వాటా సామగ్రి సంబంధించిన వివరాలపై ఇప్పటికే అందుబాటులో ఉన్నందున పనులను వేగవంతం చేయాలన్నారు.

CHANGE OF NAME

I, KISHORE DEESHITA JAIN D/o KISHORE KUMAR(Old Name) Bearing Passport No.K2587535 resident of D.No.8-16-16, Vankayala Vari Street, Rajamahendravaram Urban, East Godavari District. (A.P) Shall henceforth be known as TARUN DEESHITA JAIN W/o TARUN VIJAY JAIN (New Name)

నోటీసు

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A. 294/2020 in A.S. 74/2017

Between:
వెలుగుబంటి సత్యారావు...పిటీషనర్ / అప్పిలెంట్
మరియు
మర్రెడ్డి సత్యనారాయణ (Died) అండ్ అదర్స్
...రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్

To,
4వ రెస్పాండెంట్ : **మోకన సూర్యనారాయణ,** S/o.రాముడు, వయస్సు 60 సం॥లు, వ్యవసాయం, డో.నెం. 3-156, హరిజనపేట, జగన్నాధగిరి, కాజులూరు మండలం, కాకినాడ JCJC లిమిట్స్.
7వ రెస్పాండెంట్ : **వీరవల్లి లక్ష్మీప్రియ,** W/o. రామభద్రరావు, వయస్సు 38 సం॥లు, R/o. ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

పై నెంబరు అప్పీల్‌లో అప్పిలెంట్ దాఖలు చేసుకున్న I.A. 294/2020లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 30-01-2023వ** తేదీన పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు శ్రీనివాసరావు, కె. లోవరాజు
కాకినాడ.
ది. 20-1-2023 అడ్వకేట్స్, కాకినాడ

నోటీసు

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A. 292/2020 in A.S. 74/2017

Between:
వెలుగుబంటి సత్యారావు...పిటీషనర్ / అప్పిలెంట్
మరియు
మర్రెడ్డి సత్యనారాయణ (Died) అండ్ అదర్స్
...రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్

To,
4వ రెస్పాండెంట్ : **మోకన సూర్యనారాయణ,** S/o.రాముడు, వయస్సు 60 సం॥లు, వ్యవసాయం, డో.నెం. 3-156, హరిజనపేట, జగన్నాధగిరి, కాజులూరు మండలం, కాకినాడ JCJC లిమిట్స్.
7వ రెస్పాండెంట్ : **వీరవల్లి లక్ష్మీప్రియ,** W/o. రామభద్రరావు, వయస్సు 38 సం॥లు, R/o. ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

పై నెంబరు అప్పీల్‌లో అప్పిలెంట్ దాఖలు చేసుకున్న I.A. 292/2020లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 30-01-2023వ** తేదీన పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు శ్రీనివాసరావు, కె. లోవరాజు
కాకినాడ.
ది. 20-1-2023 అడ్వకేట్స్, కాకినాడ

నోటీసు

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A. 295/2020 in A.S. 74/2017

Between:
వెలుగుబంటి సత్యారావు...పిటీషనర్ / అప్పిలెంట్
మరియు
మర్రెడ్డి సత్యనారాయణ (Died) అండ్ అదర్స్
...రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్

To,
4వ రెస్పాండెంట్ : **మోకన సూర్యనారాయణ,** S/o.రాముడు, వయస్సు 60 సం॥లు, వ్యవసాయం, డో.నెం. 3-156, హరిజనపేట, జగన్నాధగిరి, కాజులూరు మండలం, కాకినాడ JCJC లిమిట్స్.
7వ రెస్పాండెంట్ : **వీరవల్లి లక్ష్మీప్రియ,** W/o. రామభద్రరావు, వయస్సు 38 సం॥లు, R/o. ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

పై నెంబరు అప్పీల్‌లో అప్పిలెంట్ దాఖలు చేసుకున్న I.A. 295/2020లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 30-01-2023వ** తేదీన పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు శ్రీనివాసరావు, కె. లోవరాజు
కాకినాడ.
ది. 20-1-2023 అడ్వకేట్స్, కాకినాడ

అప్పీల్ నోటీసు

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

A.S. No. 74/2017

Between:
వెలుగుబంటి సత్యారావు ...అప్పిలెంట్
మరియు
మర్రెడ్డి సత్యనారాయణ (Died) అండ్ అదర్స్
...రెస్పాండెంట్స్

To,
7వ రెస్పాండెంట్ :
వీరవల్లి లక్ష్మీప్రియ, W/o. రామభద్రరావు వయస్సు 38 సం॥లు, R/o. ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

పై నెంబరు అప్పీల్‌లో శ్రీ కోర్టువారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 30-01-2023వ** తేదీన పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు శ్రీనివాసరావు
కె. లోవరాజు
కాకినాడ.
ది. 20-1-2023 అడ్వకేట్స్, కాకినాడ

నోటీసు

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A. 293/2020 in A.S. 74/2017

Between:
వెలుగుబంటి సత్యారావు...పిటీషనర్ / అప్పిలెంట్
మరియు
మర్రెడ్డి సత్యనారాయణ (Died) అండ్ అదర్స్
...రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్

To,
4వ రెస్పాండెంట్ : **మోకన సూర్యనారాయణ,** S/o.రాముడు, వయస్సు 60 సం॥లు, వ్యవసాయం, డో.నెం. 3-156, హరిజనపేట, జగన్నాధగిరి, కాజులూరు మండలం, కాకినాడ JCJC లిమిట్స్.
7వ రెస్పాండెంట్ : **వీరవల్లి లక్ష్మీప్రియ,** W/o. రామభద్రరావు, వయస్సు 38 సం॥లు, R/o. ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

పై నెంబరు అప్పీల్‌లో అప్పిలెంట్ దాఖలు చేసుకున్న I.A. 293/2020లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 30-01-2023వ** తేదీన పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు శ్రీనివాసరావు, కె. లోవరాజు
కాకినాడ.
ది. 20-1-2023 అడ్వకేట్స్, కాకినాడ

నోటీసు

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A. 232/2017; A.S. 74/2017

Between:
వెలుగుబంటి సత్యారావు
...పిటీషనర్ / అప్పిలెంట్
మరియు
మర్రెడ్డి సత్యనారాయణ (Died) అండ్ అదర్స్
...రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్

To,
7వ రెస్పాండెంట్ :
వీరవల్లి లక్ష్మీప్రియ, W/o. రామభద్రరావు వయస్సు 38 సం॥లు, R/o. ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

పై నెంబరు అప్పీల్‌లో అప్పిలెంట్ దాఖలు చేసుకున్న I.A. 232/2017లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 30-01-2023వ** తేదీన పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు శ్రీనివాసరావు
కె. లోవరాజు
కాకినాడ.
ది. 20-1-2023 అడ్వకేట్స్, కాకినాడ

నోటీసు

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A. 291/2020 in A.S. 74/2017

Between:
వెలుగుబంటి సత్యారావు...పిటీషనర్ / అప్పిలెంట్
మరియు
మర్రెడ్డి సత్యనారాయణ (Died) అండ్ అదర్స్
...రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్

To,
4వ రెస్పాండెంట్ : **మోకన సూర్యనారాయణ,** S/o.రాముడు, వయస్సు 60 సం॥లు, వ్యవసాయం, డో.నెం. 3-156, హరిజనపేట, జగన్నాధగిరి, కాజులూరు మండలం, కాకినాడ JCJC లిమిట్స్.
7వ రెస్పాండెంట్ : **వీరవల్లి లక్ష్మీప్రియ,** W/o. రామభద్రరావు, వయస్సు 38 సం॥లు, R/o. ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

పై నెంబరు అప్పీల్‌లో అప్పిలెంట్ దాఖలు చేసుకున్న I.A. 291/2020లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 30-01-2023వ** తేదీన పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు శ్రీనివాసరావు, కె. లోవరాజు
కాకినాడ.
ది. 20-1-2023 అడ్వకేట్స్, కాకినాడ

బహిరంగ ప్రకటన

రాజమండ్రి, జాంపేట నివాసస్తులైన **సయ్యద్ గౌస్ మొహిద్దీన్,** అడ్వకేట్ & నోటరీ గారి భార్య **చానున్నీస బేగం** జారీ చేస్తున్న బహిరంగ ప్రకటన.

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట గ్రామ నివాసస్తులైన పఠాన్ అహ్మదున్నీస బేగం, పఠాన్ ఖాన్ అబ్దుల్ ఖాదర్ (లేట్) గార్లు నాకు తల్లితండ్రులై యున్నారు. నా తండ్రి జీవిత కాలములో కొత్తపేట గ్రామము కళానగర్ నందు అసెస్మెంట్ నెం.2199 స్థలము తన పిత్రాజీతపు ఆదాయముతో కొని నా తల్లి పేరున రిజిస్టర్ చేయించి తన పిత్రాజితపు ఆదాయముతో మా తండ్రి గారు డో.నెం.7-210 గల ఇల్లు నిర్మాణము జరిపి అభివృద్ధి పరిచినారు సదరు ఆస్థి మా కుటుంబము యొక్క ఉమ్మడి ఆస్థి అయి ఉన్నది నా తల్లి, మరియూ నా అక్కా తమ్ముళ్ళు అయిన పఠాన్ బీబీ అలిమున్నీసా బేగం పఠాన్ నూర్ అలీ ఖాన్, పఠాన్ దావూద్ అలీ మీరా, పఠాన్ హమీద్ బడే షామ్ అనే బాజీ ఏకమై మా ఉమ్మడి ఆస్థిని హైదరాబాదు నివాసస్తులైన నూరూల్లా షరీఫ్ గారికి 2018లో విక్రయించినట్లు రిజిష్టర్ దస్తావేజు నెం.2486/2018గా సృష్టించడమైనది. సదరు విక్రయము చెల్లదని సదరు ఆస్థినందు నాకుసహితము వాటా ఉన్నదని కొత్తపేట గ్రామములో గౌరవనీయులైన జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో దావా నెం. 213/2022 ఐ.ఏ.నెం.1/2022 దాఖలు పరిచినాను.

నా తండ్రి గారికి పలివెల గ్రామము నందుగల శ్రీఉమా కొప్పులింగేశ్వర స్వామి రైస్మిల్ నందు వాటా గలదు. సదరు నా తండ్రి గారి వాటానందు నాకు సహితము వాటా గలదు. సదరు నా తండ్రి గారికి గల ఆస్థులయందు నా ప్రమేయము లేకుండా ఎలాంటి విక్రయాలు చేసిననూ కొన్నవారు నష్టపోదురని ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియపచడమైనది.

ఇట్లు
చానున్నీస బేగం